This Question Paper contains 4 Printed Pages.

**01T(A)**

# TELUGU, Paper - I

*(First Language)*

**Parts A and B**

***Time : 2 hours 45 min.]*** ***[Maximum Marks : 40***

**సూచనలు :**

1. ఈ ప్రశ్నపత్రంలో **Part-A, Part-B** అనే విభాగాలుంటాయి.
2. **Part-A** రెండు సెక్షన్‌లుగా ఉంటుంది. **Part-A** కి సమాధాన పత్రంలో, **Part-B** కి ప్రశ్నపత్రంలోనే సమాధానాలు రాయాలి.
3. అన్ని ప్రశ్నలకూ సమాధానాలు రాయాలి. వ్యాసరూప ప్రశ్నలకు మాత్రమే అంతర్గత ఎంపిక (Internal choice) ఉంటుంది.
4. మొదటి **15** ని॥ ప్రశ్నపత్రం చదవడానికి, మిగిలిన **2** గం॥ **30** ని॥ సమాధానాలు రాయడానికి కేటాయించాలి.

---

## Part-A

***Time : 2 hours*** ***Marks : 30***

**I. అవగాహన – ప్రతిస్పందన** (12 మార్కులు)

**(అ) 1. క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం వ్రాయండి.** **1× 4=4**

అనవుడు నల్లనవ్వి కమలానన యిట్లను, లెస్సగాక, యో
మునివర! నీవు శిష్యగణముంగొని చయ్యన రమ్ము విశ్వనా
థునికృప పేర్మి నెందఱతిథుల్ చనుదెంచినఁ గామధేనువుం
బని గొను నట్లు పెట్టుదు నపారములైన యభీప్సితాన్నముల్.

**లేదా**

సురుచిరతారకాకుసుమశోభి నభోంగణ భూమిఁ గాలము
స్గరువపు సూత్రధారి జతనంబున దిక్పతికోటి ముందటన్
సరసముగా నటింపఁగ నిశాపతి కెత్తిన క్రొత్తతోఁపుఁ బెం
దెర యన నొప్పె సాంధ్య నవదీధితి పశ్చిమ దిక్తటంబునన్.

(ఆ) 2. **ఈ క్రింది పద్యాలలో ఒకదానిని పాదభంగం లేకుండా పూరించి భావాన్ని వ్రాయండి.** 1×4=4

అనలజ్యోతుల ..........................................................

..........................................................

..........................................................

.......................................... దుశ్చారిత్రముల్ సాగునే?

**లేదా**

నీరము తప్త లోహమున ..........................................................

..........................................................

..........................................................

.......................................... గొల్చువారికిన్.

(ఇ) **క్రింది గద్యమును చదివి ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.** 4×1=4

నాగార్జునుడనే బౌద్ధమతాచార్యుడు శాతవాహన రాజైన యజ్ఞశ్రీ శాతకర్ణికి మంచి మిత్రుడు. వీరి స్నేహబంధానికి ఆనవాళ్ళు సుహృల్లేఖ, రత్నావళి గ్రంథాలు. ఇందులో ప్రకటించిన భావాలు వారి ఆత్మీయతకు అద్దం పడతాయి. ఈయన ధరణికోటలోనూ, నందికొండలోనూ గల బౌద్ధారామాల్లో నివసించేవాడు. విజయపురిలో శ్రీపర్వత విద్యాపీఠం స్థాపించాడు. దేశదేశాల విద్యార్థులు ఇక్కడికి వచ్చి విద్యార్జన చేసేవారు. ఈ విశ్వవిద్యాలయంలో 7700 నుండి బౌద్ధ భిక్షువులుండేవారట. ఇక్కడ ధర్మశాస్త్రము, రాజనీతి, సాహిత్యము, వైద్యము, రస, రసాయన, వృక్ష, లోహ శాస్త్రములు బోధనాంశాలుగా ఉండేవి. ఆచార్య బుద్ధఘోషుడు, ఆర్యదేవుడు, ధర్మకీర్తి మొదలైన తత్త్వవేత్తలు బోధనలు చేసేవారని చైనా యాత్రికుడు హ్యూయన్‌త్సాంగ్ తన రచనలలో తెలియజేశాడు.

ప్రశ్నలు:

3. నాగార్జునుడు, యజ్ఞశ్రీ శాతకర్ణి స్నేహబంధానికి ఆనవాళ్ళు ఏవి?

4. శ్రీపర్వత విద్యాపీఠంలో బోధనాంశాలు ఏవి?

5. ఎవరి రచనల వల్ల మనకు శ్రీపర్వత విద్యాపీఠం గురించిన విషయాలు తెలిసాయి?

6. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

## II. వ్యక్తీకరణ – సృజనాత్మకత

(18 మార్కులు)

**(ఈ) క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు వ్రాయండి.** **4× 2=8**

7. చంద్రోదయాన్ని అత్యంత మనోహరంగా వర్ణించిన "వెన్నెల" పాఠ్యభాగ 'కవి పరిచయం' వ్రాయండి.

8. ఒక పుస్తకం యొక్క తాత్త్వికతను, అంతస్సారాన్ని తెలియజేసేది 'ముందుమాట' లేదా 'పీఠిక' అంటారు గదా! 'పీఠిక' ప్రక్రియ గురించి వ్రాయండి.

9. "కష్టం ఒకళ్ళది, ఫలితం మరొకళ్ళది" అనడంలో రచయిత ఉద్దేశ్యమేమిటి?

10. ఒక వ్యక్తి చేయకూడని పనులుగా బద్దెన కవి వేటిని పేర్కొన్నాడో తెలపండి.

**(ఉ) క్రింది ప్రశ్నలకు పది లేదా పన్నెండు వాక్యాల్లో సమాధానం వ్రాయండి.** **2× 5=10**

11. సీతాన్వేషణ నిమిత్తం హనుమంతుడు చేసిన "సముద్ర లంఘనాన్ని" కవి అయ్యలరాజు రామభద్రుడెలా వర్ణించాడో తెలుపండి.

**లేదా**

మానవ మహా ప్రస్థానంలో అతనితో పెనవేసుకొని పోయిన అంశాలేవి? వాటిని కవి ఎలా స్మరించుకున్నాడో వివరించండి.

12. సజ్జన సాంగత్యము లభించి ధన్యుడైన హిరణ్యకుని వృత్తాంతాన్ని మీ సొంతమాటల్లో వ్రాయండి.

లేదా

'గోరంతదీపాలు' కథానికలోని వృద్ధుని స్వభావాన్ని, గొప్పదనాన్ని వివరించండి.

---

*This Question Paper contains 4 Printed Pages.*

**01T(B)**

# TELUGU, Paper - I

*(First Language)*

**Parts A and B**

***Time : 2 Hours 45 min.]*** ***[Maximum Marks : 40***

**సూచనలు :**

1. ఇచ్చిన ప్రశ్నలకు తగిన జవాబును సూచించే అక్షరాన్ని బ్రాకెట్లలో గుర్తించండి.
2. **Part-B** కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రంలోనే రాసి, **Part-A** సమాధాన పత్రానికి జతచేసి ఇవ్వవలెను.

---

## Part-B

***Time : 30 minutes*** ***Marks : 10***

**III. భాషాంశాలు (పదజాలం – వ్యాకరణాంశాలు)** (**10** మార్కులు)

- క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన సమాధానాలు గుర్తించి, వాటికెదురుగా నున్న బ్రాకెట్లలో ఆ జవాబును సూచించే అక్షరాన్ని (Bold letters) రాయండి. **$20\times \frac{1}{2} = 10$**

1. అధికమైన చీకటి కారణంగా విశ్వమంతా కాటుక గ్రుక్కిన <u>కరవటంబు</u> లాగా కనిపించినది. [ ]
(గీత గీచిన పదానికి అర్థాన్ని గుర్తించుము.)
(A) కన్ను (B) బరిణె
(C) బురద (D) రంధ్రం

2. <u>అనృత</u>మాడుట కంటే మౌనము మేలు. [ ]
(గీత గీచిన పదానికి పర్యాయపదాలను గుర్తించండి.)
(A) నాట్యము (B) నాటకము
(C) అబద్ధము (D) సత్యము

3. అవయవాలన్నింటిలో నయనం ప్రధానమైంది. [ ]

(గీత గీచిన పదానికి పర్యాయపదాలను గుర్తించండి.)

(A) నేత్రము, కన్ను (B) హృదయం, గుండె

(C) తల, శిరస్సు (D) చరణం, అంఘ్రి

4. పరోపకారమునకు తరువులు గురువులు. భూమిని చీల్చుకు వచ్చిన చైతన్య ప్రతీకలు భూరుహాలు. [ ]

(గీత గీచిన పదాలకు సమానార్థక పదం గుర్తించండి.)

(A) గురువులు (B) వేల్పులు

(C) కొండలు (D) వృక్షాలు

5. సూర్యుడు ఉదయించకముందే నా స్నేహితుడు నిద్ర లేస్తాడు. [ ]

(గీత గీచిన పదాలు నానార్థాలుగా గల పదాన్ని గుర్తించండి.)

(A) చెలికాడు (B) బంధువు

(C) మిత్రుడు (D) శత్రువు

6. వీడు ఏ వీడు వాడో కదా! [ ]

(గీత గీచిన పదానికి నానార్థాలను గుర్తించండి.)

(A) ఇతడు – దేశం (B) ఇతడు – పట్టణం

(C) ఇతడు – గ్రామం (D) ఇతడు – ప్రాంతం

7. అన్నాదులను దొంగిలించునది. [ ]

(ఈ వ్యుత్పత్త్యర్థము కలిగిన పదాన్ని గుర్తించండి.)

(A) మూషికం (B) శునకం

(C) వానరం (D) వాయసం

8. హరిహర బ్రహ్మలను పురిటి బిడ్డలను చేసిన పురంధ్రీ లలామ అనసూయ. [ ]

(గీత గీచిన పదానికి సరైన వ్యుత్పత్త్యర్థాన్ని గుర్తించండి.)

(A) పురమును శుభ్రపరచునది (B) పురములనలంకరించునది

(C) పూజలు చేయునది (D) గృహమును ధరించునది

9. పున్నామ నరకం నుండి కాపాడువాడు పుత్రుడు. [ ]
(గీత గీచిన పదానికి వికృతి పదం గుర్తించండి.)
(A) కుమారుడు (B) తనయుడు
(C) బొట్టెడు (D) ఆత్మజుడు

10. లేపాక్షి గుహల గోడలపై అందమైన బొమ్మలు గీచారు. [ ]
(గీత గీచిన పదానికి ప్రకృతి పదాన్ని గుర్తించండి.)
(A) వాడ (B) కుడ్యం
(C) సౌధం (D) కోట

11. సజ్జన సాంగత్యం మేలు కలిగిస్తుంది. [ ]
(గీత గీసిన పదాన్ని విడదీయగా ఏర్పడే రూపాన్ని గుర్తించండి.)
(A) సు + జన (B) సత్ + జన
(C) సజ్ + జన (D) సచ్ + జన

12. లంయెలుక ఇక్కడనే స్థిరనివాసము ఏర్పరచుకొన్నది. [ ]
(గీత గీచిన పదంలో వున్న సంధిని గుర్తించండి.)
(A) ఇత్వసంధి (B) త్రికసంధి
(C) యడాగమసంధి (D) యణాదేశసంధి

13. అతని ప్రవచనము ఎంతో మృదుమధురముగా నుండును. [ ]
(గీత గీచిన పదం ఏ సమాసానికి చెందుతుందో గుర్తించండి.)
(A) విశేషణోభయపద కర్మధారయ సమాసం
(B) విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం
(C) విశేషణోత్తరపద కర్మధారయ సమాసం
(D) ద్వంద్వ సమాసం

14. వినయము కలిగిన వాడే విద్యార్థి. [ ]
(గీత గీచిన పదానికి విగ్రహ వాక్యాన్ని గుర్తించండి.)
(A) విద్య కొరకు అర్థి (B) విద్య యొక్క అర్థి
(C) విద్య చేత అర్థి (D) విద్యను అర్థించువాడు

15. ఆ కంతంబుగ నిప్పు మాధుకర భిక్షాన్నంబు భక్షింపగా [ ]
(ఇది ఏ పద్యపాదమో గుర్తించండి.)
(A) ఉత్పలమాల (B) శార్దూలము
(C) సీసము (D) చంపకమాల

16. జ గణం బేసి గణంగా (3, 5, 7 గణాలుగా) ఉండకూడని పద్యమేదో గుర్తించండి. [ ]
(A) ఆటవెలది (B) సీసము
(C) కందము (D) తేటగీతి

17. ప్రతి పాదంలోనూ రెండవ అక్షరం ఒకే అక్షరమై వుండటాన్ని ఏమంటారు? [ ]
(A) వృత్తం (B) యతి
(C) ప్రాస (D) ప్రాసయతి

18. కమలాక్షు నర్చించు కరములు కరములు [ ]
(ఇందులోని అలంకారాన్ని గుర్తించండి.)
(A) వృత్త్యనుప్రాసం (B) యమకము
(C) ఛేకానుప్రాసము (D) లాటానుప్రాసము

19. అర్థభేదం కలిగిన హల్లుల జంట ప్రక్కప్రక్కనే రావటం [ ]
(ఏ అలంకార లక్షణమో గుర్తించండి.)
(A) యమకము (B) ఛేకానుప్రాసము
(C) వృత్త్యనుప్రాసము (D) అంత్యానుప్రాసము

20. అర్థాంతరన్యాసాలంకారానికి ఉదాహరణమును గుర్తించండి. [ ]
(A) శ్రీశాంత్ చొక్కా మల్లెపూవులా తెల్లగా వుంది.
(B) ఆ వెన్నెల పాల వెల్లియా అన్నట్లున్నది.
(C) హనుమంతుడు సముద్రమును లంఘించెను. మహాత్ములకు సాధ్యంకానిది లేదుగదా!
(D) ఆ మఱ్ఱిచెట్టు తొఱ్ఱలో జెఱ్ఱి బిఱ్ఱ బిగుసుకొని వున్నది.

---